# అత్యాధునిక కవితారూప ప్రక్రియ - నానీ

(కేంద్రప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ వారిచే
2008 జూనియర్ ఫెలోషిప్ పొందిన పరిశోధనా వ్యాసం)

చలపాక ప్రకాష్

# వరస క్రమం


1. ఉపోద్ఘాతం ....................................................13
2. నానీ ప్రక్రియ పూర్వరంగం ................................................ 15
3. అత్యాధునిక కవితాప్రక్రియ– 'నానీ' ..........................................28
4. 'నానీ' ప్రక్రియ నిర్మాణం .......................................... 30
5. 'నానీ' ప్రక్రియ కొనసాగింపు (ప్రముఖుల 'ముందుమాటలు'– కవులను ప్రేరేపించిన పరిస్థితులు– ఒక పరిశీలన) ............................ 35
6. అనుబంధ నానీలు (అక్షర నియమం తప్పిన నానీలు)....................225
7. నానీలు – వస్తువైవిధ్యం ............................................229
8. ఏక వస్తుక నానీలు (సంపుటాలుగాను, పత్రికలలో ప్రచురితమైన ఒకే అంశానికి చెందిన నానీలు)................................................ 239
9. వినూత్న ప్రయోగాల్లో నానీలు ........................................ 258

అ) నానీలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ 259

ఆ) వివిధ భాషల్లోకి నానీల అనువాదం 259

ఇ) విశ్వవిద్యాలయాల్లో నానీలపై ఎం.ఫీల్; పిహెచ్.డి పరిశోధనలు 260

ఈ) పత్రిక ముఖచిత్రంపై నానీలు; నానీ సంపుటాలకు బొమ్మలు 260

ఉ) నానీలపై కార్టూన్లు 261

ఊ) రాష్ట్ర అసెంబ్లీలో 'నానీలు' 261

ఎ) రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో 'నానీ' ప్రక్రియపై

సభలు- సమావేశాలు 262
10. సూక్తులు, సుభాషితాలు, నినాదాలుగా 'నానీలు' ............................264
11. నానీల్లో హాస్యం, వ్యంగ్యం, చమత్కారం ..................................268
12. నానీ కవయిత్రులు ....................................................... 275
13. ముద్రణ, ప్రసార మాధ్యమాలలో నానీ పుస్తక సమీక్షలు ....................279
14. నానీల విమర్శగ్రంథాలు- పత్రికల్లోని వచ్చిన విడివిడి వ్యాసాలు ..........294
15. నానీలపై 'జనవాక్యాలు' .......................................... 304
16. నానీ ప్రక్రియపై వాదోపవాదాలు ........................................305
17. వివిధ పత్రికల్లోని వ్యాసాల్లో, సంపుటాల్లో నానీల ప్రస్తావన ..................327
18. కొందరు కవులు, రచయితల అభిప్రాయాలు ............................331
19. 'నానీ' సంపుటాలకు 'అవార్డులు' ......................................... 332
20. మరిన్ని కవితా ప్రక్రియలకు స్ఫూర్తినిచ్చిన 'నానీ' ..................... 336
21. సింహావలోకనం ..................................................... 338
22. నానీ సంపుటాల వివరాల పట్టిక ......................................... 342
23. ఉపయుక్త గ్రంథాలు, పత్రికల సూచిక ................................350

# సమకాలీక శృతిలో సాగే
# అత్యాధునిక కవితారూప ప్రక్రియ- 'నానీ'

**ఉపోద్ఘాతం:**

కాలానుగుణంగా అనేక విషయాలలో సమూలమైన మార్పులు జరుగుతూ ఉంటాయ్. ఆయా కాలాల్లోని మనిషి ఆలోచనా విధానం, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా అన్ని రంగాలనీ ప్రభావితపరుస్తూనే ఉంటుంది.

ప్రాచీన తెలుగు సాహిత్యం నుండి అధునిక కవితా ప్రక్రియ వరకు ఎన్నో మార్పులు, కొత్త ధోరణులు చోటుచేసుకున్నాయి. జానపదుల మౌఖిక రూపం నుండి ప్రబలిన సాహిత్యరూపం, పండితుల నోళ్ళు, వేళ్ళ మధ్య కొంతకాలం నాని, మళ్ళీ జనసామాన్యుల చెంతకు చేరే దిశకు చేరుకునే పరిస్థితులు పట్టిస్తున్నాయి. వివిధ సామాజిక సంఘర్షణల నడుమ తెలుగు సాహిత్యం దిశా నిర్దేశాలలో పయనించి, మారుతున్న కాలంతోపాటే పాఠకుల అభిరుచుల మేరకు అనేక కొత్త ఆవిష్కరణలు పర్చుకున్నాయ్!

ప్రపంచ సాహిత్యరంగంలో తెలుగు సాహిత్యం అనేక ప్రక్రియలతో విభిన్నమైన రూపాలతో శాఖోపశాఖలుగా విస్తరించి తన ప్రాదాన్యతను, ప్రాబల్యాన్ని నిలుపుకుంటూనే ఉంది. ఆ దిశలో ఒక భాగంగా ఈనాడు 'నానీ' ఒక ప్రక్రియగా అవతరించి, తెలుగు కవితా రంగంలో ఒక మణిపూసగా అన్ని ప్రక్రియల సరసనా నిలిచింది. ఎందరో వర్ధమాన కవులనుండి ప్రముఖ కవులనూ ఆకర్షించి, వారితో రాయించడమే కాకుండా కొత్త పాఠకులను, కొత్త కవులను తయారుచేస్తూ ఈనాడు ప్రజల చెంతకు అత్యంత వేగంగా దూసుకుపోయే కవితా ప్రక్రియగా అలరారుతోంది.

ఒక అంశంపై చర్చించుకోవల్సి వచ్చినప్పుడు ఆ అంశానికి ముందుకాలంలోని పరిస్థితులను, ఆ పరిస్థితులను కల్పించిన సందర్భాలను విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. బలమైన ఊపునిచ్చిన సందర్భాలని, ఆ తర్వాత ఆ అంశం తేలికపడ్డ పరిస్థితుల్నీ క్షుణంగా పరిశీలించవల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విధంగా ఏ అంశంపై చర్చించుకుంటున్నామో ఆ అంశానికి ముందు జరిగిన పరిణామాలు, వైఫల్యాల కారణాంతరాలను అధ్యయనం చేసుకున్నట్లైతే, తదనంతరం దారితీసిన ఈనాటి పరిస్థితులకు ఈనాటి అంశానికి ఒక సమగ్రరూపం, సంపూర్ణ అవగాహన కలుగుతుంది. తెలుగు సాహిత్యరంగంలో 'నానీ'ని ఒక ప్రక్రియగా పరిచయం చేయవల్సి వచ్చినప్పుడు పై విషయాలు మినహాయింపు కాదు.

# అత్యాధునిక కవితాప్రక్రియ- 'నానీ'

## ప్రవేశిక:

తెలుగు సాహిత్యంలో ఛందస్సు నుంచి ముత్యాల సరాలు, హైకూ వరకు ఎన్నో ఆధునిక ప్రక్రియలు వెలుగు చూసాయి. విదేశాల నుంచి వచ్చిన వివిధ రూపాలతోపాటు దేశీయ ప్రక్రియలు కూడా ఎన్నో రూపాంతరం చెందాయి. అందులోనుండి అత్యంతాధునిక ప్రక్రియగా 1997సం॥లో తెలుగు సాహిత్యరంగంలో ఒక ధృవతారగా దూసుకొచ్చింది 'నానీ' ప్రక్రియ. దీని రూపశిల్పి డాక్టర్ ఎన్.గోపి.

పూర్వం గణచ్ఛందో నిర్బంధంలో పడిన కవిత్వం, తేటగీతులు, ఆట వెలదులు, కందాలతో కొంత స్వేచ్ఛ చూసింది. అయినప్పటికీ యతి, గణ, నియతి వలన కొన్ని వ్యర్థపదాలు చోటుచేసుకున్నాయి. వీటికితోడు సంధి సమాసాల వలన పఠనం క్లిష్టమైనది. వేమన నాటికి కూడా ఇవే ఇబ్బందులు పీడించాయి. ఆ తర్వాత వచ్చిన 'ముత్యాల సరాలు' మాత్రా ఛందస్సుల వలన యతి ప్రాసల ఇబ్బంది లేకున్నా, సంధి సమాసాల బాధ మాత్రం తప్పలేదు.

ఈ కాలంలో 'హైకూ'ల ప్రవేశంతో తెలుగు సాహితీలోకానికి కొంత ఊరట లభించింది. అయితే ఇవి కూడా అనుకున్నంత ఎక్కువగా సామాన్య పాఠకులకు చేరువ కాలేకపోయాయి. దీనికి కారణం, 'పాఠకుడు కవితో సమభావుకుడు కాకపోవడమే' అన్నది డాక్టర్ ఎన్.గోపి అభిప్రాయమే కాదు, జగమెరిగిన సత్యం. అందుకే... మరో కొత్త ప్రక్రియ కోసం అన్వేషించి, శోధించి ఆచార్య ఎన్.గోపి ఈ 'నానీ' ప్రక్రియను సృష్టించవల్సి వచ్చింది.

## హైకూ నుంచి నానీ ప్రక్రియ దిశలో సాగిన కవితాప్రయాణం - కొందరి ప్రముఖుల మాటల్లో-

"చాలామంది హైకూలు రాసారు. ఇంకా రాస్తున్నారు. గాలి నాసరరెడ్డి, ఇస్మాయిల్ తదితర చేతుల్లో ఈ ప్రక్రియ బాగా పండింది. దాని చరిత్రా, స్పిరిట్ వారికి తెలుసు. తరువాత చాలామంది హైకూలు రాసినవారిలో దాని లక్షణాలూ తాత్త్వికత కంటే ఆ పేరుకు గల ఆకర్షణకు ఎక్కువగా వ్యామోహితులైనారనిపిస్తుంది. హైకూలు రాయడం ఒక ఫ్యాషన్‌గా

కూడా మారినట్టనిపిస్తుంది. ఈ ఫ్యాషన్ నచ్చకనే నేను నానీలు రాసాను. అన్నట్టు ఈ హైకూల పైన నానీల ముద్ర కూడా అక్కడక్కడ పడిందని నేను చెప్తే బాగుండదు. ఇతరులు చెప్పాలి లేదా ఈ కవి చెప్పాలి. అయితే సమర్థుడి చేతిలో ఏదైనా రాణిస్తుంది. నిర్మలమైన భావావేశమున్నవాడు, శిల్పంపైన శ్రద్ధ వున్నవాడు ఏది ముట్టినా దానికి న్యాయం చేయగలడు. దీర్ఘ కవితలకు నిర్వహణ ముఖ్యమైతే చిన్న కవితలకు సాంద్రత ప్రధానం" **- ఎన్.గోపి**

"ప్రముఖ కవి డా॥ ఎన్.గోపి గారు హైకూ కవిత్వపు మిలమిలలను చూసే తాను స్వంతంగా 20-25 అక్షరాల నియతిని ఏర్పరచుకొని 'నానీ'ల పేరుతో కొత్త కవితా నిర్మాణాన్ని రూపొందించుకుని విజయం సాధించారు. ఒక రకంగా నానీలు హైకూ ప్రక్రియను వస్తువులోనూ, రూపంలోనూ విస్తృతపరచిన కొనసాగింపు" **-శిఖామణి**

(శిఖా ఆకాష్ 'ఊరు యేరు ఎన్నెల' హైకూ సంపుటికి రాసిన ముందుమాటల్లో)

"ముందుగా ఓ విషయం చెప్పాలి. నగలూ, అపురూప కళలూ, సూర్యకిరణాలు సోకని అపురూప అందాలూ, చారిత్రక శాఖలూ అంతరించిపోతున్నట్టే కాలక్రమేణా కవిత్వమూ అంతరించి పోతుందేమోనన్న అనుమానం వస్తోంది. అదిగో దానికి జవాబుగా వచ్చిన కొత్త పోకడలే ఈ హైకూలు, నానీలు" **- డా॥ బి.ఎస్.ఎన్.మూర్తి**

జీవన దర్శనం పరిమళించే సాహితీ ప్రక్రియలు హైకూలు, నానీలు"

**-డా॥ రామసూరి**

(పి.లక్ష్మణ్‌రావ్ 'భావచిత్రాలు' హైకూ సంపుటిలో ముందుమాటల్లో)

"భావ వ్యక్తీకరణకు, స్వేచ్ఛావీధికి హైకూల అక్షర నియతి అడ్డొచ్చిందనో ఏమో డాక్టర్ ఎన్.గోపితో సహా కొంతమంది హైకూలకు ప్రత్యామ్నాయంగా నానీలు మున్నీలకు ప్రాణం పోసారు" **-వెంపలి శివప్రసాద్**

(మాధవీ సనారా 'హైకూనలు' పుట-27)

# 'నానీ' ప్రక్రియ కొనసాగింపు

సాధారణంగా ఒక రచయిత రాసిన రచన ఆయన వ్యక్తిగత అనుభూతి నుండి ఉద్భవించిన అభిప్రాయంగా, భావనగా భావిస్తారు. ఆ రచన అనేక సాహితీశాఖల్లో కొనసాగింపు ఉంటుంది. ఉదాహరణకు భావకవిత్వం, విప్లవ కవిత్వం తీసుకుందాం. ఆ కవితాశాఖలు ఆయా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఉద్యమరూపాన్ని సంతరించుకున్నాయి. అంటే ఆ శాఖలలోని కవిత్వం ఆయా సందర్భాలలోని అంశాలపై ఉద్యమరూపంలో తీవ్రతను చూపాయిగానీ, వాటికి పాద నియమంలో, అక్షర సంఖ్యలో ఏ విధమైన నియంత్రణ గానీ, పరిమితులు గాని లేవు. కానీ, 'నానీ' అందుకు భిన్నం. దీనికంటూ పాద నియమం, అక్షర పరిమితి అంటూ ప్రత్యేక రూపాన్ని ఏర్పరుచుకుంది. ఈ కవితా రూపం ఒక వ్యక్తితోనే ప్రారంభమై వుండవచ్చు. కానీ అది అతనితోనే అంతమవ్వకుండా అనేకమంది రచయితలు కొనసాగించడం ద్వారా అది ఒక 'ప్రత్యేక ప్రక్రియ'గా నిలబడగలిగింది. ఈ కొనసాగింపు కూడా కేవలం ఒకరిద్దరితోనే కాకుండా, చదువరులనుండి... పాతతరం / కొత్తతరం కవులను సైతం అత్యంత వేగంగా ఆకర్షింపబడి ఈ ప్రక్రియ రచన మహా ఉధృతి స్థాయిలో కొనసాగుతోంది. కనుక ఇది ఒక 'ప్రక్రియ'గా నిర్ధారణకు నిలిచింది.

తొలుత ఆచార్య ఎన్.గోపి 'నానీ' సంపుటితో ప్రారంభమైన ఈ కవితా రూపం, పశ్చిమ గోదావరి జిల్లా తణుకు ప్రాంతానికి చెందిన కవి ఎస్.ఆర్.భల్లం డిసెంబర్ 2000 సం॥లో 'గూడు వదిలిన గువ్వలు' అనే పేరుతో మరో నానీల సంపుటిని వెలువరించడం ద్వారా ఈ కవితా రూపం ప్రక్రియగా కొనసాగింపుకు నాంధీ గీతం పలికింది (పత్రికలలో ఈ కొనసాగింపు భల్లంకు ముందే ఖమ్మంకు చెందిన కవి ఎస్.రఘు ప్రథములు). తరువాత కూడా ఇదే జిల్లాకు చెందిన కవి సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఫిబ్రవరి 2000 సం॥లో 'తొలకరి చినుకులు' పేరులో వేరొక నానీ సంపుటిని వెలువరించారు. బొంబాయి నగరానికి చెందిన కథారచయిత, కవి అంబల్ల జనార్ధన్ బొంబాయి నగరాన్ని ప్రధాన కవితావస్తువుగా స్వీకరించి నానీల సంపుటిని 'బొంబాయినానీలు'ని తీసుకురాగా, ప్రముఖ రచయిత, కవి, సాహితీ విమర్శకుడు డాక్టర్ ద్వా.నా.శాస్త్రీ 'సాహిత్య నానీలు' పేరుతో కవులు, రచయితలను నానీల్లో బందించి పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ఈ ప్రక్రియలో మొట్టమొదటిసారిగా 'ఒకే అంశం' అనే కొత్త దనానికి వీరిరువురూ తెరతీసారు. వీటికి కొనసాగింపుగా అన్నట్లు తెలంగాణ ప్రాంతం మహబూబ్‌నగర్‌కు చెందిన కవి కోట్ల వెంకటేశ్వరరెడ్డి 'నూరు తెలంగాణ నానీలు' పేరుతో తెలంగాణ ప్రాంత అస్థిత్వాన్ని నానీల్లో చాటారు.

ఇదే విధంగా 'ఒకే అంశం'పై నానీలు చాలామంది కవులు కొనసాగింపునిచ్చారు. ఒకే ప్రాంతం, నగరం, పట్టణంపై నానీ రచనా విధానాన్ని సాగించారు. ప్రసిద్ధ సినీ కవి రసరాజు,

'హైకూ' కవి తలతోటి పృథ్వీరాజ్, కథా నవలా రచయిత్రులు డా॥చిల్లర భవానీదేవి, శారదా అశోకవర్ధన్, డా॥పెళ్ళకూరి జయప్రద, సామాజిక ఉద్యమకారిణి, రచయిత్రి అనిశెట్టి రజిత, నాటక రచయిత, నటులు దుగ్గిరాల సోమేశ్వరరావు, సాహిత్య సంస్థల నిర్వాహకులు కొట్టి రామారావు,ఎస్.ఆర్.పృథ్వి వంటి ఎందరో... సాహిత్య రంగంలో వివిధ ప్రక్రియలలో ఇదివరకే నిష్ణాతులైన ప్రముఖులు నుండి... కేవలం 'నానీ' ప్రక్రియతోనే కలం పట్టిన వారి వరకు వివిధ వస్తు వైవిధ్య రూపాలలో 'నానీ' కవిత్వంగా మలిచారు. ఇవన్నీ మున్ముందు పరిశీలనలోకి రాగలవు.

## ప్రముఖుల 'ముందుమాటలు'-
## కవులను ప్రేరేపించిన పరిస్థితులు- ఒక పరిశీలన

### "గూడు వదిలిన గువ్వలు"

రచన: ఎస్ఆర్.భల్లం; ప్రచురణ: డిసెంబర్ 2000; పుటలు: 56; నానీల సంఖ్య: 150:

గోపి 'నానీ'లతో ప్రారంభమైన ఈ ప్రక్రియ కొనసాగింపులో ఎస్.ఆర్.భల్లం రచించిన 'గూడు వదిలిన గువ్వలు'కి ప్రముఖ సాహితీ విమర్శకులు, రచయిత డా॥ ద్వా.నా.శాస్త్రి 'ముందుమాట రాయడం ద్వారా, 'మొట్టమొదటి నానీ సంపుటి'కి ముందుమాట రాసిన ఘనత ద్వా.నా కు దక్కినట్లైంది.

**"నానీల బాటలో భల్లం"** : అంటూ **డా॥ ద్వా.నా శాస్త్రి** రాసిన ఈ క్రింది ముందుమాట ఈ ప్రక్రియ గురించి ఉపయుక్తమైన సమాచారాన్ని, ఆశక్తికరమైన విషయాల్ని వెల్లడిస్తాయి.

"కవిత్వం కాలానికి అనుగుణంగా తనకు కావాల్సిన రూపాన్ని తానే ఎంచుకుంటుంది. దానికి కవి సాధనమవుతాడు. ఆధునిక కవితా రూపాలలో అత్యాధునికి రూపం "నానీలు". ఇది విశిష్ట కవితారూపం ఎందుకైంది అంటే- ఇది నియమ నిబంధనలు లేనిది కాదు; దిగుమతి చేసుకున్నదీ కాదు; భావ కవిత్వం, అనుభూతి కవిత్వంలాగా కేవల అంతర్ముఖత్వ లక్షణం కలదీ కాదు; అస్పష్టతను ఆదరించేది అంతకంటే కాదు; సామాజికత, సమకాలీనత అనే గుణాలు ప్రధానంగా గల రూపం; అందరూ ఆస్వాదించగలిగేది కూడా!

అసలు నానీల సృష్టికర్త తెలుగు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా॥ ఎన్.గోపి "వార్త" దినపత్రికలో హఠాత్తుగా నానీలు అచ్చుయినప్పుడు అందరి దృష్టిని ఆకర్షించాయి. ముఖ్యంగా నానీల ద్వారా అప్పుడు కవిత్వం పాపులర్ అయింది. దాంతో నానీల జ్వరం చాలామందికి సోకింది. ఆ జ్వరాన్ని పోగొట్టుకోడానికి - ఎస్.రఘు, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, శిరీషలు నానీల బాణీలో కవితలు రాశారు. కాని అవి నియమబద్ధమైన నానీలు కావు.

అటువంటి సమయంలో - ఆచార్య ఎన్.గోపి 'నానీల తొలి వారసునిగా' ఎస్.ఆర్.భల్లం సామాజికాంశ వస్తువైవిధ్యభరితమైన నానీలతో మనముందుకొస్తున్నాడు. సాహిత్య

# నానీలు - వస్తువైవిధ్యం

ఇప్పటివరకూ ఈ 'నానీ' రూప ప్రక్రియను చేపట్టి వివిధ పత్రికలలో అచ్చు పొందటం ద్వారా 'నాని'-నే శ్వాసించే కవులు దాదాపు రెండువందల మందికి పైగానే వుంటే, దాదాపు యాభైకి పైగా 'నానీ- సంపుటాలు వెలువడ్డాయని ఒక అంచనా. వాటిలో ఒక కవి రెండు మూడేసి 'నానీ- సంపుటాలు వెలువరించిన వారూ వుండగా, ఇంకా నానీల నాన్నగారికే అందని, వెలుగులోకి రాని వందలాది నానీ కవులు సైతం తెరమరుగున వుండిపోవటం, ప్రక్రియ చేపట్టిన వారి నిర్ధిష్టమైన సంఖ్య తెలియకుండా వుంది. మన తెలుగు రాష్ట్రం నుండీ, తెలంగాణ ప్రాంత అస్తిత్వం మొదలుకొని, బొంబాయి నగరపు తీరాన్ని సైతం 'నానీ' అలల తాకిడి అలజడి సృష్టించడంవల్ల ఈ ప్రక్రియ ఏ స్థాయికెదిగిందో అర్ధమవుతుంది. అయితే ఈ నానీ కవులు చూపిన వస్తు వైవిధ్యం, వివిధ భావపరంపరల కవితా శక్తిని అంచనా వేసే ప్రయత్నానికి ఈ తూకపు రాళ్ళు చాలవేమోననిపిస్తుంది. అయితే నాలుగు పాదాలలో పొందికగా కూర్చున్న 'నానీ-లాగే ఈ తూకపు కొలతలో కొన్ని మెచ్చతగ్గ నానీలను పరిచయం చేస్తున్నాను.

ఈ 'నానీ' ప్రక్రియ ప్రారంభదశలో గోపి గారు చేసిన వస్తు వరణం ఒక క్రమపద్ధతిలో వుంది. ఈనాటి నానీ వరకూ ఏర్పడ్డ వస్తు-వైవిధ్యం ఏ విధమైన పరిణామం చెందిందో స్పష్టపరిచే ప్రయత్నమిది. ఆ దిశలో గోపి 'నానీ'తో ప్రారంభిస్తే-

***"వేపచెట్టు***
***అమెరికా గాలి వీస్తుందా?***
***వెళ్ళి కొత్త లేబుల్‌తో***
***వస్తుందేమో!"***

మన వస్తువు పరాయికరణ చెంది మళ్ళీ మనకే కొంగ్రొత్త రూపంలో సాక్షాత్కరిస్తుందేమోననే భయం గుప్పిట్లోకి నెడితే, హైకూ విదేశీ ప్రక్రియ అయితే, నానీ స్వదేశీ ప్రక్రియగా తీర్చిదిద్దటంలో ఆంతర్యం మన తెలుగుసాహిత్యాన్ని శాసించి, సాధించే పరాయి హైకూ కాకూడదనే ముందుజాగ్రత్త గోపిగారు తీసుకున్నట్లు భావించవచ్చు.

***'జీవితం మొత్తం***
***ఏ పద్యంలోనూ పట్టదు***
***పద్యానికి***
***అత్యాశకూడదు'***

జీవితసారాంశం ఎన్ని పుటల్లో భద్రపర్చవచ్చో నిర్ధిష్టంగా చెప్పటం కష్టం. దానికి మొదలు, చివరా అంటూ ఎప్పుడు ఎక్కడ ప్రారంభించి, ముగుస్తుందో చెప్పడం ఎంత కష్టమో ఏ సాహిత్య ప్రక్రియ అయినా చరిత్ర అనే జీవితంలో పద్యం అనే చట్రంలో ఇమడలేక కాలగమనంలో కొంగ్రొత్త పద్యంగా రూపాంతరం చెందుతూ కాల ప్రవాహంలో సాహితీ స్రవంతిగా పారుతోందని సారాంశం. జీవితం అనంతమైనదని భావం.

***'కవిత్వం***
***చిరాయువంటావా?***
***దానికి***
***కాలమే జీవనాడికదా' (86-3)***

అందుకే ఈ 'నానీ' తళుక్కున మెరిసింది. ఇలా ఈ తొలి 'నానీ'లలో కవిత్వం పాయలుగా పరిణతి చెంది ప్రక్రియ మరీ గట్టి పడింది.

***'జీవితంలో మునిగి***
***ఆల్చిప్పలు తెచ్చాను***
***కొన్ని ముత్యాలు***
***కొన్ని కన్నీళ్ళు' (60-2)***

జీవిత సారాన్ని పిండి వడబోసిన కష్ట,సుఖాల పరంపరలను వస్తువుగా తీసుకోవటం దీనిలో కన్పిస్తోంది.

***'ఒంటరితనంతో***
***రాసేది ఏమిటి?***
***సమూహ కావ్యానికి***
***ముందుమాట' (61-3)***

కవి ఒంటరివాడైనా సమాజ సమూహానికి, సామాజిక 'నానీ' కావ్యంగా ముందుమాటతో బాట వేసిన గోపి, తన అనుభవాల, అనుభూతుల సారాంశాన్ని తొలి 'నానీ' సంపుటిలో ఆవిష్కరించారు. తొలి 'నానీ' సంపుటితో గోపి గారిలో సంవేదన తీరలేదు సరికదా, రెట్టించిన ఉత్సాహంతో, మరిన్ని పదునైన 'నానీ'లను మలిచారు.

***'నువ్వు తింటే***
***నా కడుపు నిండుతుంది.***
***మాట్లాడితే***
***నా మౌనం పండుతుంది' (1-1)***

తాను తినకపోయినా ఎదుటివాడు తింటే తన కడుపు నిండినట్లే అనే భావన ఆయనకు మనష్యులపై వున్న అనుకంపకు నిదర్శనం.

***'కాలం నదిలో***
***ఎన్ని పడవలో!***
***ఏవి***

# ఏక వస్తుక నానీలు

**నా**నీలలో విభిన్న అంశాలను వస్తువుగా స్వీకరించిన ఆనవాళ్ళు చాలా సందర్భాలలో కనిపిస్తాయి. అయితే ఒకే అంశాన్ని వస్తువుగా స్వీకరించి, నానీలలో కొంగ్రొత్త 'పాయలుగా ప్రవహిస్తున్న సందర్భాలు ప్రత్యేకతను సంతరింపచేసుకున్నాయి. కేవలం ఒక ప్రాంతీయ ఘట్టాన్ని ప్రత్యేక అంశంగా తీసుకున్న నూరు తెలంగాణ నానీలు, బొంబాయి నానీలు వెలుగొందగా, సాహిత్యరంగాన్నే ప్రత్యేక వస్తువుగా స్వీకరించిన 'సాహిత్య నానీలు', ఒక సాహిత్య దిగ్గజాన్ని ప్రస్తుతిస్తూ వెలువరిచిన నానీలలో 'సినారె'ను సృష్టించి నానీలో ప్రత్యేక అధ్యాయానికి తెరతీసినట్లైంది. దీనినిబట్టి నానీ ప్రక్రియకు వున్న వస్తువు విశాలస్వభావ పరిధి ధ్యోతకమవుతున్నది.

తెలంగాణ ప్రాంత అస్తిత్వం ఉద్యమ స్థాయిలో ఊపందుకొంటున్న దశలో 'నూరు తెలంగాణ నానీలను' తొలిసారిగా సృష్టించి ఆ ప్రాంత ఉద్యమానికి ఒక సాహిత్య ప్రక్రియ ద్వారా ఊతమిచ్చి ఊపిరి పోసారు కోట్ల వెంకటేశ్వరరెడ్డి. ఆ స్థాయిలో నానీ ప్రక్రియను ఒక సాధనంగా స్వీకరించాలనే ఊహకలగటం ఆ ప్రక్రియ దశదిశలా పరివ్యాప్తి చెందే పతాక స్థాయికి చేరినట్లైంది.

***'అండీ అంటే***<br>
***రండీ అంటిమి***<br>
***పిండి పిప్పి చేస్తుంటే***<br>
***పొండి అంటున్నాం' (2-2)***

వలసదారుల గుప్పిట్లో గిలగిలలాడుతున్న తెలంగాణ ప్రజల మనోభావాలను, ఆ ప్రాంత యాసలోనే అక్షరీకరించారు కోట్ల వెంకటేశ్వరరెడ్డి 'నూరు తెలంగాణ నానీలు'లో

***'ఉన్నంతకాలం***<br>
***కలిసే ఉన్న***<br>
***లేనప్పుడే గదా***<br>
***వాటా అడుగుతున్న' (12-4)***

ప్రస్తుత తెలంగాణ అనిశ్చిత పరిస్థితి ఈ నానీలో ప్రతిఫలిస్తుంది.

*'అధికార పార్టీ*
*అసమ్మతీ*
*పదవి కావాల్నా?*
*తెలంగాణ స్టిక్కరుంచుకో' (10-1)*

రాజకీయ రంగును ఎండగడితే-

*'ఏరై వస్తే*
*ఎదురీదే వాళ్ళం*
*చాపకింద నీరై వస్తివి*
*తడిసేదాకా తెల్వలే'*

అని అంటూ ఒక ప్రాంత వలసదారుల పెత్తందారీతనాన్ని తేటతెల్ల పరుస్తున్నారు.

*'ముంబయిలో కూడా*
*పల్లె స్పందనలున్నాయి*
*కన్హేరి కేవ్స్‌కు*
*వెళ్ళి చూడండి'*

అనే ఈ నానీ అంబల్ల జనార్ధన్ 'బొంబాయి నానీలు' లోనిది. స్వతహాగా కథకుడైన 'అంబల్ల' కవిత్వంపై ఏమాత్రం ప్రవేశం లేకున్నా ఈ నానీ ప్రక్రియకు ఆకర్షితుడై ఒక ముఖ్యపట్టణాన్ని వస్తువుగా తీసుకోవటం ఆ ప్రక్రియకున్న ఉదాత్తమైన ఊహాశక్తిని ప్రభావిత పర్చటంలో సఫలీకృతమైనది.

*'నెహ్రూ సైన్స్ సెంటర్*
*ప్లానిటోరియం*
*విజ్ఞానం ఖజానా*
*విజన్ నజరానా' (9-1)*

*'భాభా ఆటమిక్ సెంటర్*
*అణుగర్వం మనకు*
*జై జవాన్*
*జై కిసాన్' (9-2)*

*'బొంబే, పూణేల మధ్య*
*లోయల ఊయలలు*
*లోనావలా!*
*ఖండాలా!!' (7-1)*

*'గోరెగాం*
*ఫిల్మ్‌సిటీలో*

# ముద్రణ, ప్రసార మాధ్యమాలలో నానీ పుస్తక సమీక్షలు

నానీ ప్రక్రియ సృష్టింపబడి పుస్తక రూపం దాల్చిన దగ్గర్నుండి అనేక పత్రికల్లో సమీక్షలు వెల్లువెత్తాయి. పుస్తక సమీక్ష అన్నది ఆ రచనలోని హెచ్చు తగ్గులను...గుణ దోషాలను చూపించే ఒక గీటురాయి లాంటిదని విమర్శకుల ఉవాచ. అటువంటి పుస్తక సమీక్షల ద్వారా నానీ ప్రక్రియపై వెలుబుచ్చిన సమీక్షకుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని ఈ ప్రక్రియపై జరుగుతున్న పరిశోధనలో మంచి చెడులను తూచవలసిన అవసరముంది. ఇప్పటివరకు వచ్చిన 150కు పైగా నానీల సంపుటాలకు అనేక వందల పత్రికా సమీక్షలు జరిగి ఈ ప్రక్రియ ప్రచారానికి ఎంతో దోహదపరిచాయి. వాటిలో నాకు లభించిన కొన్ని సమీక్షలలో సారాంశాలన్ని మీముందుంచుతున్నాను.

❃ వార్త 22-2-1999 నాటి సంచికలో సౌభాగ్య "నాకూ నీకూ చెందిన 'నానీలు" అంటూ కొన్ని నానీలపై సమీక్ష రాసారు.

❃ 1-10-2003 నాటి ప్రియదత్త వారపత్రికలో నేతల ప్రతాప్‌కుమార్ 'పాలకంకి' ని సమీక్షించిన చలపాక ప్రకాష్ "నానీల ప్రారంభదశలోనే యువతను ఆకర్షించింద"న్నారు.

❃ రమ్యభారతి త్రైమాసపత్రిక ఫిబ్రవరి- ఏప్రిల్ 2005 సంచికలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య 'రెప్పల చప్పుడు' నానీల సంపుటిని సమీక్షించిన సశ్రీ "నాలుగు ముక్కల నానీల్లో స్పష్టంగా వినిపంచిన రెప్పలచప్పుడు"గా అభివర్ణించారు.

❃ రమ్యభారతి త్రైమాసపత్రిక మే-జులై 2005 నాటి సంచికలో డా॥ చిల్లర భవానీదేవి 'భవాని నానీలు'ను సమీక్షించిన సోమేపల్లి వెంకటసుబ్బయ్య "నానీలు గురించి పరిచయ వాక్యాలు రాయాల్సిన రోజులు గడిచిపోయాయని.. ఇప్పుడు ఆంధ్రదేశంలో అనేకమంది నోళ్ళలో నానీలు నానుతున్నాయని" పేర్కొన్నారు.

❃ ఆదివారం విశాలాంధ్ర 13 మార్చి 2005 సంచికలో తోటకూర వెంకటరాయలు 'అలికిడి' ని సమీక్షించిన చలపాక ప్రకాష్ "నానీల 'అలికిడి"గా అభివర్ణించారు.

## అత్యాధునిక కవితారూప ప్రక్రియ- నానీ

❋ రమ్యభారతి త్రైమాసపత్రిక నవంబర్ 2005- జనవరి 2006 సంచికలను నానీల ప్రత్యేక సంచికగా తీసుకొచ్చారు. ముఖచిత్రంపై నానీ ప్రముఖుల ఛాయాచిత్రాలను ప్రచురించారు. లోపలి పుటల్లో హైదరాబాద్‌లో జరిగిన నానీ 8వ వార్షికోత్సవ వేడుకల వార్తను, ఛాయాచిత్రాలతో అందించారు. ఆ ప్రక్రియ గురించి ప్రముఖులు వెలుబుచ్చిన అభిప్రాయాలు వివరంగా అందించారు.

❋ ఈ సంచికలో పి.లక్ష్మణ్‌రావు 'నావి- నీవి' నానీల సంపుటిని సమీక్షించిన చప్ర "ఈ సంపుటికి ఈ కవి ఇద్దరు కుమారులు ముఖచిత్రాన్ని వేయడం నానీ అనేపదానికి సార్ధకత చేకేరినట్లైందన్నారు.

❋ ఫిబ్రవరి- ఏప్రిల్ 2006 రమ్యభారతి త్రైమాసపత్రికలో చిమ్మపూడి శ్రీరామమూర్తి 'వెలుగు పూలు' నానీల సంపుటిపై చప్ర సమీక్షిస్తూ "సీనియర్ కవైన చిమ్మపూడి శ్రీరామమూర్తి లాంటివారు కూడా నానీల ప్రక్రియ రచనలు చేయడం విశేషం"గా పేర్కొన్నారు.

❋ మే-జులై 2006 రమ్యభారతి త్రైమాసపత్రికలో ఎన్.అరుణ 'గుప్పెడు గింజలు'ను సమీక్షించిన సోమేపల్లి వెంకటసుబ్బయ్య "జీవమున్న గింజలు" అని ప్రశంసించారు.

ఇదే సంచికలో డా॥ శిరీష 'చతుర్వేది' నానీల సంపుటి సమీక్షించిన చప్ర 'తూటాల్లా పేలే భావస్ఫూరికలు" అని అన్నారు. అలాగే నూటెంకి రవీంద్ర 'అడవి కూనలు', దాస్యం సేనాధిపతి 'చిటికలు', జిందం అశోక్ 'మానేరు నానీలు', ఎం.విజయశ్రీ 'ప్రాణం-ప్రణవం' నానీల సంపుటాలపై కూడా చప్ర సమీక్షలు రాసారు.

❋ ఆగస్ట్- అక్టోబర్ 2006 రమ్యభారతి త్రైమాసపత్రిక సంచికలో కందేపి రాణీప్రసాద్ 'నందివర్ధనాలు', కారం శంకర్ 'సూర్యుడి కంటే ముందే అక్షరం', కొట్టి రామారావు 'లైట్ హౌస్ కిరణాలు', దుగ్గిరాల సోమేశ్వరరావు 'హృదయనాదాలు' నానీల సంపుటాలపై చప్ర సమీక్షలు రాస్తూ "వివిధ సాహిత్యరూపాల్లో ఇంతకుముందే ప్రవేశమున్న వీరంతా నానీలు రాయడం ఆ ప్రక్రియ కలిగిస్తున్న ఆకర్షణ"కు నిదర్శనమన్నారు.

❋ రమ్యభారతి త్రైమాసపత్రిక నవంబర్ 2006- జనవరి 2007 సంచికలో షహనాజ్ ఫాతిమా 'మౌనశబ్దాలు', నాంపల్లి సుజాత 'నెమలీకలు' సంపుటాలను సమీక్షించిన చప్ర "ఈ ప్రక్రియ ద్వారా తమ మనస్సులోని భావాలను బహిర్గత పర్చుకుంటున్న కవుల లిస్టులో కవయిత్రులూ చేరడం ఇటీవల వరుసగా నానీ సంపుటాలను వెలువరిస్తున్న ఉధృతిని చూస్తే అర్థమవుతుం"దన్నారు.

❋ ప్రసారిక మాసపత్రిక ఫిబ్రవరి 2007 సంచికలో కాకరపర్తి సుబ్రహ్మణ్యం 'చూరులో చుక్కలు'ను సమీక్షించిన నబారా "నానీల్లో అందమైన భావాలే కాదు సామాజికత, లోకవృత్త పరిశీలన ఉన్నవి పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా జీవన కూపాంతరాల్లోకి బొక్కెరవేసి రససాధన చేసేవిగా ఉన్నాయి" అని ఆ ప్రక్రియనూ ప్రశంసించారు.

❋ ఫిబ్రవరి- ఏప్రిల్ 2007 రమ్యభారతి త్రైమాసపత్రికలో నాగిశెట్టి తాతయ్యనాయుడు 'గడ్డి చేమంతులు'ను సమిక్షించిన ఎమ్మార్వీ "గడ్డి కాదు- గట్టి చేమంతులు"గా అభివర్ణించారు. ఇదే సంచికలో జిసనారా 'అక్షరక్షణాలు'ను 'క్షణాలలో చదివించే 'అక్షర క్షణాలని", కోపూరి

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Atyadhunika+Kavitarupa+Prakriya+Nani](http://kinige.com/book/Atyadhunika+Kavitarupa+Prakriya+Nani)**

* * *